మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి : సీపీఐ, సీపీఎం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ప్రభుత్వ ఆస్తుల జోలికొస్తే ఖబడ్దార్ అని మోడీ మతోన్మాదచర్యలను నిరసిస్తూ నగరంలో 11వ రోజు సున్నపువీధి, జబ్బావీధి, దిగువరెల్లి వీధి, నాను బాలవీధుల్లో సిపిఐ- సిపిఎం ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి, సిపిఎం నగర కన్వీనర్ టి.తిరుపతి రావు లు మాట్లాడుతూ మోడీ తన మతోన్మాద, ప్రజావ్యతిరేక విధానాలతో దేశాన్ని వెనక్కు తీసుకు పోతున్నాడని అన్నారు. మన్‌కి బాత్ అంటూనే, మరో వైపు ప్రజాగొంతుల్ని నొక్కేస్తున్నాడని విమర్శించారు. ఉద్యో గులు, కార్మికుల సమస్యలు పరిష్క రించాల్సింది పోయి, కొత్త కొత్త చట్టాలతో ఉద్యమాల్ని తొక్కేస్తున్నాడని వాపోయారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాల్లో మూలుగు తున్న నల్ల ధనాన్ని వెనక్కు తెచ్చింది లేదు, కొత్త ఉద్యోగాల కల్పన కు పూనుకున్నది లేదని మోడీ చర్యలు దుయ్యబట్టారు. గ్యాస్ ధరలు పెంచుతూ, మరోవైపు గ్యాస్ సబ్సిడీ ఎత్తేశారని గుర్తు చేశారు. పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పి.ప్రభావతి, వెంకట్రావ్ పాణిగ్రహి, ఎస్.శ్రీనివాసులు, శ్రీదేవి పాణిగ్రహి, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కవిటి : ఆర్ఎస్ఎస్ బావ జాలంతో దేశాన్ని కాషాయ మయం చెయ్యాలని చూస్తూ రాజ్యాంగ హక్కులను కలారాస్తూ దేశాన్ని అదానీకి అమ్మేస్తున్న మోడీ పాలనను సాగనంపాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ సీపీఐ ఇన్‌ఛార్జి ఎస్. నారాయణ స్వామి పిలుపునిచ్చారు. వామ పక్షాల అధ్వర్యంలో చేపడుతున్న ప్రచార భేరి కార్యక్రమం లో బాగంగా సోమవారం కంచిలి మండల కేంద్రం లో సీపీఐ, సీపీఎం శ్రేణులు ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు అవుతున్న ఇచ్చిన ఒక్క హామీ నీ కూడా అమలు చేయకుండా కార్పొరేట్ శక్తులకు దేశ సంపద కట్టబెట్టడ మే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశం లో అభివృద్ధి కుంటుపడిందని, కాషాయ ముకల దాడులు అధికం అయ్యాయని, మతాలు, కులాల మధ్య చిచ్చు రేపి బీజేపీ ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. విభజన హామీ లను అమలు చేయకుండా ఏపీకి తీవ్ర అన్యాయం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ అన్ని రంగాలు కూడా అదానీ లాంటి కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఉండేలా చట్టాలను సవరణ చేస్తుందన్నారు. మోడీ పాలనలో దేశం తిరోగమనం దిశగా పయనిస్తుందని, బీజేపీ పాలన ను సాగ నంపక పోతే భవిష్యత్ తరాలకు పెను ప్రమాదం అన్నారు. మోడీని గద్దె దించే వరకూ వామపక్షాల పోరాటం ఆగద న్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ కంచిలి మండల కార్యదర్శి జాజి, మొగ్గల తరణి, సీపీఎం మండల నాయకులు కె. గోపి, ఐ.లోకనాథం, జీ. రఘు, కృష్ణ వామపక్ష, ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర రైతుల సాగుపై సర్కారు ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - పొందూరు : ఉత్తరాంధ్ర రైతు సాగాభివృద్ధికి నీటి సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తుందని జన వనరుల శాఖ మంత్రిఅంబటి రాంబాబు అన్నారు. మండలం వావిల్లి పల్లి పేట సమీపంలో 25 కోట్లతో రెండువ దశ మడ్డువలస పునర్నిర్మాణ పనులను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, స్పీకర్ తమ్మినేని సీతారాం ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ లతో కలసి ప్రారంభించారు. అనంతరం జరిగే బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ ప్రాంత మేరక భూముల రైతులు చిరకాలంగా ఎదురు చూస్తున్నా మడ్డు వలస ప్రాజెక్టు పూర్తి చేయాలని స్పీకర్ కోరిక మేరకు తమ్మినేని శ్రమ ఫలితంతో సీఎం సంతకం చేయించి 25 కోట్ల మంజూరుతో జనంకిత మౌతుందన్నారు. రైతు ఇబ్బంది పడితే సహించలేని చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక కొత్త పథకాలు తెచ్చి ఉత్తరాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో అమలు చేశారన్నారు. ఉత్తరాంధ్ర రైతాంగం సస్యాశ్యామలంగా నిలవాలని కోరిక నెరవేర్చి దశగా అభివృద్ధి చేస్తామన్నారు పోలవరాన్ని నాశనం చేసిన వ్యక్తి చంద్రబాబుకు అవగాహన లేక రైతు కంట కన్నీటిని మిగిల్చారని ఆయన అన్నారు. చంద్రబాబు శంకుస్థాపనకి పరిమితమై బాబు నిర్ణయాలకు గ్రహణం పట్టించారని విమర్శించారు. ఉత్తరాంధ్రలో ప్రతి నీటి బొట్టు ప్రజలకు అందించే కృషి అమలు చేస్తామన్నారు. జాతీయ ప్రాజెక్టైన పోల వరణాన్ని రాష్ట్రం నిర్మిస్తుందని తీసు కోవడం, 2013-14 ధరలకు నిర్మిస్తామని చెప్పడం. కాపరాం నిర్మించ కుండా దయాఫ్రంవాల్ నిర్మించడం చంటి చారిత్రక తప్పిదాలతో నిర్మాణం ఆలస్య మవుతోందన్నారు. కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టకుండా దయాఫ్రంవాల్ నిర్మించడం వలన కాపడ్డాం కొట్టుకుపోవడంతో రూ.2022 కోట్లు నష్టం వాటిల్లందని దీనికి కారణం చంద్రబాబు అజ్ఞానం, అవినీతేనని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రతీనీటి బొట్టు రైతుకు చెందాలని అందుకే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులను వైసీపీ ప్రభుత్వం కేటా యించింది. రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో నిర్మిస్తున్న సచివాలయాలు, రైతుబరోసాకేంద్రాలు వెల్నెస్ సెంటర్లు అభివృద్ధి కాదా అని స్పీకర్ 'తమ్మినేని సీతారాం ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజి లత్కర్. జెడ్పీ చైర్మన్ పిరియా విజయ, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాని. ఎంఎల్ఏలు గొర్లె కిరణ్ కుమార్, ఎయిల్సీలు డి.శ్రీనివాసరావు, నర్తు రామారావు,ఎంపీపీ కిల్లి ఉషానాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, పప్పల రమేష్ కుమార్, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

మెగా సర్వేలో అద్భుత ఫలితాలు
ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

విశాలాంధ్ర - రణస్థలం : ఎచ్చెర్ల నియోజక వర్గం రణస్థలం మండలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ "జగనన్నే మా భవి ష్యత్తు" మా నమ్మకం నువ్వే జగన్ కార్యాలయంలో భాగంగా మీడియా ప్రతినిధులతో సోమవారం సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఏప్రిల్ 7వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల సచివాలయాల్లో "జగనన్నే మా భవిష్యత్తు"పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించిందని, ఈ కార్యక్రమంలో 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలు తమ, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై వారి అభిప్రాయాలను ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని మొత్తం 1.65 కోట్ల కుటుంబాలను 100 శాతం కుటుంబాలను సందర్శించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమన్నారు. కుల, మత, వర్గ, వివక్ష లేకుండా.. ప్రతిపక్షాలు బలంగా ఉన్నాయని భావించే ప్రాంతాలపై దృష్టి సారించి, సీఎం జగనన్న పాలనలో అక్కడి ప్రజలకు జరిగిన మంచిని వివరించాలనే ఉదేశ్యంతో వైఎస్సార్ సీపీ ముందుకు వెళు తోందన్నారు. మెగా సర్వేలో వచ్చిన అద్భుత ఫలితాలు.. ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందన గురించి మీకు తెలియజేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. సీఎం జగనన్నపై ప్రజలకు ఉన్న నమ్మకం మాటల్లో చెప్పలేనిదని, ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో లావేరు,జి.సిగడాం మండలం ఎంపీపీ ప్రతినిధులు రొక్కం బాలకృష్ణ, మీసాల వెంకటరమణ, జడ్పీటీసీలు టొంపల సీతారాం, మీసాల సీతంనాయుడు, కాయల రమణ ,మండల పార్టీ అధ్యక్షు పాల్గొన్నారు.

జగన్‌తోనే జనం : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 15 వేల సచి వాలయాల్లో ఏడు లక్షల మందితో ప్రభుత్వంపై ప్రజాభిప్రాయ సేకరణ విజయ వంతంగా కొనసాగుతుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. సోమవారం తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా జగన్ పాలన పట్ల జనం తమ అభిప్రాయాన్ని ముక్కు సూటిగా వెల్లడి చేస్తు న్నారన్నారు. 90 శాతం ప్రజానీకం జగన్ పరిపాలన పట్ల సదాభిప్రాయంతో ఉన్నట్లు స్పష్టమైందని తమ్మినేని అన్నారు. గత నాలుగు సంవ త్సరాల పరిపాలనలో మధ్య వర్తులకు, అవినీతికి ఎటువంటి తావు లేకుండా నేరుగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటి బాట పడుతు న్నాయ న్నారు. నవరత్న పథకాలు భారత దేశ రాజకీయ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చా యన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా సర్కారీ బడులు రూపురేఖలు మారాయి అన్నారు. అమ్మ ఒడి, విద్య కానుక, వసతి దీవెన వంటి కార్యక్రమాలు అమలతో.. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి అమ్మ మనసులో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చిర స్థాయిగా కొలువై ఉంటారన్నారు. వైద్య రంగం సామాన్యులకు అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టింది సీఎం జగన్ ఆధ్వర్యంలో వైసీపీ సర్కార్ దే అని స్పీకర్ తేల్చి చెప్పారు. ప్రగతి పథంలో సంక్షేమ యుగానికి నాంది పలికిన సీఎం జగన్మోహన్ రెడ్డి నాయక త్వాన్ని అఖిలాంధ్ర ప్రజానీకం స్వాగతిస్తున్నా రన్నారు. ఇది నూటికి నూరు శాతం నిజం కానుందని స్పీకర్ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందన్నారు.

విధి నిర్వహణలో బీఎస్ఎఫ్ ఏఎస్ఐ మృతి

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : మండలం అక్కివలస గ్రామానికి చెందిన హనుమంతు రమణారావు వయస్సు 55 సంవత్సరాలు.. త్రిపుర రాష్ట్రంలో బిఎస్ఎఫ్ లో ఏఎస్ఐగా పని చేస్తున్నాడు. విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో రావడంతో మృతి చెందాడు. రమణారావు గత 35 సంవత్సరాలుగా బిఎస్ఎఫ్ లో చేరి దేశానికి సేవలు చేస్తున్నారు. ఇతనికి భార్య, ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు కూడా బిఎస్ఎఫ్ లో చేరి దేశానికి సేవలు అందించడం విశేషం. హనుమంతు రమణారావు స్వగ్రామమైన అక్కివలసలో బిఎస్ఎఫ్ వారు అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో గ్రామ ప్రజలు శోకసముద్రంలో మునిగారు.

ప్రతి ఇంటికి వైసీపీ ప్రభుత్వ నవరత్నాల
రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ప్రతి ఇంటికి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు అంది స్తున్నామని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం మండలం కంబాల రాయుడుపేట పంచాయతీలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఇంటింటికి వెళ్లికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, 50 ఏళ్లకే పింఛన్లు అందిస్తున్నారని అన్నారు. కార్య క్రమంలో ఎంపిపి నీలవేణి ఉదయ్‌కుమార్, జిల్లా వైస్ జెడ్‌పిటిసి పాడిన శ్రావణి శ్రీనివాసరావు, ఎంపిటిసి నీలవేణి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు పి.గురయ్యనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధు, తహశీల్దార్ అప్పలస్వామిలు పాల్గొన్నారు.

ఉత్తమ పాలనకు ప్రశంసలు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పాలన విభాగంలో జిల్లా స్థాయిలో పంచా యతీల జాబితాను కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లత్కర్ సోమవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో మెళియాపుట్టి మండలంలోని పడ్డ పంచాయతీకి అరుదైన గౌరవం లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్రరావు మజ్జిను కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ లత్కర్, జెడ్పీ చైర్మన్ పిరియా విజయ ఆధ్వర్యంలో ప్రశాంస పత్రాన్ని అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం రామచంద్ర మజ్జి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ క్రమంలో మెళియాపుట్టి జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, ఎంపిడిఓ చంద్ర కుమారిలు ఆయనను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలం నుండి జిల్లా స్థాయిలో పేరుగాంచడం సంతోషమని మండలం లోని వివిధ పంచాయతీలు పడ్డ పంచాయతీని ఆదర్శంగా తీసుకో వాలన్నారు. అంతే కాకుండా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు అభినందించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి చింతల అప్పారావు, తదితరులున్నారు.

పరిపాలన వ్యవస్థలో పంచాయితీలదే కీలక పాత్ర

విశాలాంధ్ర - పాతపట్నం : పరిపాలన వ్యవస్థలో గ్రామ పంచాయతీలదే కీలక పాత్రని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ వ్యవస్థ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాతపట్నం ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో సోమవారం సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ఎంతో కష్ట నష్టాలకు గురై గ్రామస్థాయిలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంపీటీసీలు పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. అనంతరం మండలంలో ఆదర్శ పంచాయతీల సర్పంచులతోపాటు మండలంలో గల సర్పంచులు ఎంపీటీసీలకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి సాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కి అందరు ప్రజా ప్రతినిధులు గౌరవంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయంతి ప్రసాద్, ఈఓపిఆర్డి నర్సింహ ప్రసాద్ పండ వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, ఏ ఎం సి చైర్మన్ కొండాల అర్జునుడు, ఏజీపి గేదెల సూర్యం, ఏఓ కె.అప్పలనాయుడు, ఏనుగుతల సూర్యం, సచివాలయం సిబ్బంది, సర్పంచ్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం : గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలు అమలు చేయడంతోనే గుర్తింపు లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో హెచ్ వి రమణమూర్తి ఆధ్వర్యంలో నందిగామంలో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన 13 మంది పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తితో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన జరిగి ప్రతి పేదవాడికి ప్రభుత్వం పథకాలు అందుతున్నాయని, గ్రామపంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి సహకరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన 13 మంది పంచాయతీ సర్పంచులు. కార్యదర్శులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతం, మండల పరిషత్ ప్రత్యేక అధికారి జోగారావు, సర్పంచులు, ఎంపీటీసీలు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన పోలేరమ్మ తల్లి ఉత్సవాలు

విశాలాంధ్ర - పోలాకి : భక్తి శ్రద్ధలతో జరుగుతున్న పోలేరమ్మ తల్లి అమ్మ వారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గుప్పుడిపేటలో జరుగుతున్న ఉత్సవాలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకేసారి నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు సర్పంచ్ నందుపల్లి పైడితాత ఎంపిటిసి పైడమ్మ గ్రామ పెద్ద లండ యర్రయ్య తెలిపారు. ప్రారంభం అయిన ఉత్సావాలు ఈనెల 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రామ మహిళ ప్రతినిధి లబ్బ ధనలక్ష్మి తెలిపారు.

దేశానికి ఆదర్శం వైసీపీ ప్రభుత్వం : మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - పలాస : వైసీపీ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డిని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుసరించలేరని, రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం ప్రగతి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న రాష్ట్ర వ్యాప్తంగా 15వేల సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్ పేరుతో ప్రజాసర్వేను ప్రారంభించిందని, 7లక్షల మంది సైనికులు సర్వే నిర్వహించడం దేశానికే గర్వకారణమని అన్నారు. 5 లక్షల గృహసారథులు, కన్వీనర్లు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, 2 లక్షల వాలంటీర్లు ఏకకాలంలో నియోజక వర్గంలో తిరుగుతూ ప్రజలను నేరుగా కలిసి కుటుంబాలకు జరిగే మంచిని తెలుసుకొని వారి స్పందన ఏమిటో తెలియ జేస్తున్నారని అన్నారు. ఇప్పటికే 80 శాతం నియోజకవర్గం ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరి స్తున్నామని, మరో 20శాతం త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే 80 లక్షల మంది ఫోన్‌కాల్స్ చేస్తూ ముఖ్య మంత్రి జగన్‌కు మద్దతు పలకడం హర్షనీయమని అన్నారు. సి.ఎం జగన్ పరిపాలన రాజకీయాలకు అతీతంగా ప్రజలకు పథకాలు అమలు తీరుకు ఇది నిదర్శ నమని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి ఇంత ఎత్తున మద్దతు ఉండదని, జగన్ పరిపాలనలో మంచి జరిగిందని, ప్రతి మహిళ ఆనందంగా తెలుపు తున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రజలకు సుపరిపాలన అం దించడం చారిత్రాత్మకమైందని అన్నారు. ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభి వృద్ధితో జగనన్న మా భవిష్యత్ పేరుతో ఇంటింటికి వెళ్లి ఇదే దోరణిలో పని చేస్తామని స్పష్టం చేశారు. మరో ఏడాదిలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో 80లక్షల మంది ప్రజలు మద్దతు తెలపడం శుభసూచకమని, ముఖ్యమంత్రి జగన్మో హనరెడ్డి లక్ష్యం 175 నియోజకవర్గాలను గెలి చేందుకు ఆయన కోరిక నెరవేరే విధంగా పని చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమావేశంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైసీపీ నాయకులు శిష్టి గోపిలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం నిర్వీర్యం : హరనాథ్

విశాలాంధ్ర - పలాస : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి.హరనాథ్ అన్నారు. సోమవారం మండలం బొడ్డపాడు గ్రామంలో అమరవీరుల స్మార మందిరం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తున్నాయని, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలను ఎండ గట్టాలని అన్నారు. ఉద్దాన ప్రాంత జీడి రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం బలోపేతం చేయాలని, ప్రతి కుటుంబానికి ఒక ఇంటి స్థలం ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, దానికి పట్టా ఇవ్వాలని అన్నారు. నైపుణ్య లేని పనికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 429 రూపాయలు కనీస వేతనం చెల్లించాలన్నారు. ప్రధాన మంత్రి యోజన పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని 5 లక్షల రూపాయలకు పెంచాలని, బ్రోకర్లు, అధికారులు అవినీతిని అరికట్టాలన్నారు. ఆహార సరుకులు, మందులు వైద్యానికి అవుతున్న ధరలను అదుపు చేయాలని, వైద్య, ఆరోగ్యం ప్రైవేటీకరణను ఆపాలని అన్నారు. ఈ నెల 27వ తేదీన పలాస మండలంలో జరగనున్న ధర్నాను ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, రైతులు ప్రజాస్వామిక వాదులు ప్రజాసంఘాల నాయకులు హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కామ్రేడ్ మద్దిల రామారావు, దున్న శ్రీనివాస, పోతనపల్లి కామేశ్వరరావు, అప్పారావు, దుశ్యంత్‌లు పాల్గొన్నారు.

క్రీడాకారిణి ప్రియమణికు ప్రోత్సహం

విశాలాంధ్ర - కాశీబుగ్గ : కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శిష్యు ప్రియమణి జాతీయ స్థాయి మరియు సి.ఎం కప్ బాల్‌బాడ్మింటన్‌కు ఎంపికైన సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో జిల్లా వాణిజ్య విభాగపు అధ్యక్షులు బెల్లాల శ్రీనివాసరావు ద్వారా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ ప్రోత్సహించి 3500 రూపాయలు విలువైన కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, గెలుపు ఓటముల విలువలను తెలియజేస్తూ క్షణిక ఆవేశానికి వెళ్లకుండా సన్మార్గంలో నడిచే విధంగా దోహద పడతాయని అన్నారు. క్రీడల్లో రాణిస్తూ ఈ ప్రాంతానికి గుర్తింపు తేవాలని బెల్లాల శ్రీనివాసరావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జీ హరిబాబు, టి.శ్రీనివాసరావు, గ్రీన్ ఆర్మీ కార్యదర్శి బి.టి.రావు, ఉపాధ్యాయులు బి.దుర్యోధన, ఎన్.హేంసుందర్, మురళీ, లక్ష్మీ, వేదవతిలు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : నిరుద్యోగులు ఉద్యోగం పేరిట దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్ ద్వారా నిరుద్యోగులు కష్టపడి ఉద్యోగాలు సంపాదించాలన్నారు. అమా యకుల నుంచి డబ్బులు తీసుకుని ఆర్మీ, ఇతరత ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీలు ఇస్తున్న మోస గాళ్లను నమ్మవద్దని ఎస్పీ పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఈ విధమైన ఫిర్యాదులు అధిక సంఖ్యలో మా దృష్టికి వస్తున్నాయని కావున ఉద్యోగులు ఇప్పిస్తామని దళారులు తరసా పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ నకు సమాచారం అందించినట్లయితే చుట్టుపరంగా చర్యలు తీసుకుంటామని సోమవారం స్పందన కార్యక్రమంలో ఎస్పీ తెలిపారు. 'స్పందన' కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులనకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్.పి. రాధిక పోలీసు అధికారులును ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందేకు నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ టిపి విఠలేశ్వర్ 61 మంది ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు.

గురండి పంచాయతీకి అవార్డుల పంట

విశాలాంధ్ర - కొత్తూరు : జాతీయ పంచాయితీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో పర్సకటించిన మెరిట్ అవార్డ్‌ల్లో మండలం గురండి పంచాయతీకి తొమ్మిది అవార్డులు లభించాయి పేదరికం నుండి ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యం, బాలల మైత్రి, సరిపడే త్రాగునీరు, క్లిన్ అండ్ గ్రీన్, స్వయం సంవృద్ధి, సామాజిక భద్రత, గుడ్ గవర్నెస్, మహికా సాధికారత ఈ తొమ్మిది విభాగాల్లో గురండి పంచాయతీకి ఈ అవార్డులు దక్కేయి గురండి పంచాయతీ సర్పంచ్ గా యువకులు బోర సింహాద్ర నాయుడు అధికారం లోకొచ్చి గత రెండున్నర ఏళ్లుగా తన పంచాయతీని చాలా వరకు అభివృద్ధి చేశారు. కాగా ఈ సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ సింహ ద్రినాయుడును ఎంపీపీ సవర సావిత్రి, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ నాయుడు, ఇఓపీఆర్డీ కృష్ణారావు ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. తోటి సర్పంచ్‌లు కూడా కొందరు ఈ కార్యక్రమానికి హాజరైనారు కాగా ఒక్కో అవార్డ్ సాధించిన పొన్నుటూరు, గుణభద్ర, పారపురం, ఒంద్రుకొల గుణభద్ర ఆర్ఆర్ పంచాయతీ సర్పం చ్‌లను కూడా ఈ సందర్భంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పావని, మండల పరిషత్. ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్ కుమార్, వైసీపీ నాయుకులు వేంకట కృష్ణ, ఎద్దు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లే కీలకం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - హిరమండలం : గ్రామాల అభివృద్ధి సర్పంచ్, మండలఅభివృద్ధికి ఎంపిపి, జిల్లా అభివృద్ధికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రేనని పాతపట్నం నియోజక వర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా హిరమండలం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నందు నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలోలి శాసన సభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ పంచాయితీ సర్పంచులు అండ్ ఎంపీటీసీలకు పంచాయితీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిని దుశ్శాలువతో సత్కరించి పంచాయతీరాజ్ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడు తూ రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్నారని కొనియాడారు, ఈ రాష్ట్ర ప్రజలకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూలుగు మేనక, ఎంపీడీఓ బి.శైలజ, తహసీల్దార్ బి.మురళి మోహన్, పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల వెంకట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేఘవరం పంచాయతీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలంలో మేఘవరం పంచాయతీ దశదిశల అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మేకవరంలో సర్పంచ్ వరపటి సునీత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో కల ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందాలన్నదే లక్ష్యం అని అన్నారు. ఇందులో భాగంగానే సచివాలయాలు ఏర్పాటు, సచివాలయాల్లో ఉద్యోగులకు నియమించడం, వలంటీర్లను నియమించడం, సచివాలయాల కోఆర్డినేటర్లను నియమించడం, ప్రతి ఇంటికి సంక్షేమ పథకం తీసుకెళ్లాలని లక్ష్యంతో పని చేస్తు న్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ప్రజలందరికి అందుబాటులో ఉంటూ, సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమంలో తాను ముందు ఉంటానని అన్నారు. గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తి కష్టసుఖాలను తెలుసుకోవచ్చని, అభివృద్ధి పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు చెల్లి జగన్ నాయకులు (గోవిందరావు), మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు, మరువాడ వైకాపా ఇన్చార్జి గంట ఈశ్వరరావు, తిప్పన మణికంత రెడ్డి, మేఘవరం పంచాయతీ ఉప సర్పంచ్ మంకు సింహాచలంతో పాటు కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుడికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన నిరుపేద కొరికాన దివాకర్ పుట్టుకతో వికలాంగుడు.కవిటి గవర్నమెంట్ హైస్కూల్ లో స్వచందంగా అటెండర్‌గా సేవలు అందిస్తున్నాడు.ఈ మేరకు సోమవారం దివాకర్ సేవలు గుర్తించి వారి కుటుం బానికి శ్రీ చింతామణి అమ్మవారు ట్రస్ట్ (హైదరాబాద్) వారు పదివేల రూపాయలు సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలచలం, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ శేఖర్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు, దేవడ దుర్యోధన, బాలక శ్రీను, నెయ్యిల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

వాత్సల్య పథకం అభాగ్యులకు వరం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న మిషన్ వాత్సల్య స్పాన్సర్ షిఫ్ పథకం అభాగ్యులకు వరం వంటిదని బిజెపి జిల్లా మత్స్యకార సెల్ కన్వీనరు గుంటు ధనరాజు అన్నారు. సోమవారం పూండిలో ఆయన విలేక రులతో మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడి, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిలు పేదల అభ్యున్నతి కోసమే కృషి చేస్తున్నారని అన్నారు. అనాథులు, అభాగ్యుల కోసం ఆలోచింపజేసే గొప్ప మనసున్న నేతలు ఇద్దరని కొనియాడారు. ఇంతటి బృహత్తర పథకాన్ని అమలు చేస్తూ పేద ప్రజల కోసం తపించే నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

యూజేఎఫ్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పలాస : ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ (యుజెఎఫ్) నూతనంగా నిర్మించిన డైరీని సోమవారం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమస్యలపై స్పందిస్తున్న యుజెఎఫ్ బృందంకు అభినందించారు. 6 జిల్లాలకు సంబంధించి జర్నలిస్టుల ఫోన్ నెంబర్లును సేకరించి ముద్రించడం కష్టంతో కూడిన పని అయినా వారు ఈ విషయంలో సఫలీకృతమవ్వడం హర్షనీయమని అన్నారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ ప్రింట్ మీడియాకు చెందిన జర్నలిస్టులు డి.మహారణ, జగదీష్, అంది రామక్రిష్ణ, అశోక్, నారాయణ, నాని, దుర్యోదన మహరణ, తిరుమల, శివజ్యోతి, భాస్కరరావులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన సర్పంచ్‌లకు సన్మానం

విశాలాంధ్ర - సోంపేట : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం మండలంలోని వివిధ పంచాయతీల్లో ఉత్తమ సేవలు అందించిన సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు దుశ్శాలువతో సత్కరించి అవార్డులు అందజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపితో పాటు ఎంపిడిఓ బెందాళం వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, మండలంలో గల వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఎంపీటీసీ సభ్యులు పొడుగు కామేష్, ప్రతినిధి వెంకన్న, సర్పంచ్‌లు గ్న్నయ్య, ఎర్ర రజిని, తామాడ పద్మావతి, సిద్దాబత్తుల హరీష్, ఖగేశ్వరరావు, సంది రాజు, బుద్దాన శ్రీకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

7నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - పలాస : మండలం బ్రహ్మణతర్లా గ్రామంలో మే 7వ తేదీ నుంచి కాటమ్మతల్లి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాబిన్, నాగార్జునలు తెలిపారు. మే 5వ తేదీ వరకు పోటీలో పాల్గొనేందుకు అవకాశముందని, ప్రతీ టీం నుంచి 1300 రూపాయలు ప్రవేశ రుసుముల చెల్లించాలని, పూర్తి వివరాలకు 8308729363, 9908670910, 9985437670 ఫోన్ నెంబర్లును సంప్రదించాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - సోంపేట : ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారుల సేవార్థం దాహార్తిని తీర్చేందుకు కంచిలి మండలం మండపల్లి గ్రామానికి ఆనుకుని ఉన్న సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. సేవా దృక్పదంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో భాగస్వామ్యం పంచుకున్న సహచర సభ్యులు సానా గణేష్, కిమ్మోజీ ఢిల్లేశ్వరరావు, నాగరాజు పాణిగ్రాహి, హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ మిత్రుడు కాళీసాహులకు సీతయ్య ఫౌండేషన్ తరపున వ్యవస్థాపకులు గుల్ల రమేష్, మోహనరావలు కృతజ్ఞతలు తెలిపారు.

పల్లె ప్రగతితోనే దేశ ప్రగతి సాధ్యం

విశాలాంధ్ర - కాశీబుగ్గ : పల్లె ప్రగతితోనే దేశ ప్రగతి సాధ్యమ ఎంపివి ఉంగ ప్రవీణ్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పంచాయితీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపిపి ఉంగ ప్రవీణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య చరిత్రలో పంచా యితీలకు ఒక ప్రత్యేక స్థానం కలదని, గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్‌లు అభినందనీయమని కొని యాడారు. ఎంపీడీవో రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సర్పంచ్‌లు బాడాన పుష్ప (బ్రహ్మణ తర్లా) దువ్వాడ వామాక్షి (అల్లుకోల), తామాడ మదన్ (బొడ్డపాడు) లకు ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో ఇవోపిఆర్‌డి మెట్ట వైకుంఠరావు, ఉంగ సాయి కృష్ణ, దువ్వాడ రవిలు పాల్గొన్నారు

మందస : పల్లె ప్రగతితోనే దేశ ప్రగతి సాధ్యమని మందస ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. సోమవారం ఎంపిడివో కార్యాలయం ఆవరణలో పంచాయితీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. ఎంపిడివో తిరుమలరావు అధ్యక్షతన నిర్వహించిన కార్య క్రమంలో ముందుగా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయితీలకు ఒక ప్రత్యేక స్థానం కలదని కొనియాడారు. అనంతరం 9 అంశాలను సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలో 27 పంచాయతీలకు ప్రశంసాపత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సీర ప్రసాద్, సచివాలయాల కన్వీనరు చింతాడ గణపతి, ఈవోపిఆర్‌డి ఐ.వి.రమణ, ఎపివో హరిక్రిష్ణ, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి ఆధ్వర్యంలో ఉత్తమ పంచాయతీ పురస్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గరుడభద్ర సర్పంచ్ గూడ గిరిజ, పంచాయతీ కార్యదర్శి బి.మోహనరావులకు సన్మానించారు. కార్య క్రమంలో వైసీపీ నాయకులు హను మంతు వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశవరావు, ఎంపిడివో ఈశ్వరమ్మ, వైసీపీ నాయకులు తమ్మినేని శాంతారావులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో ఇళ్లుకు విద్యుత్ కలక్షన్‌లు ఇవ్వాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండల కేంద్రంలో ప్రకాషనగర్ కాలనీ పక్కన ఉన్న కొండ పక్కనగల జగనన్న కాలనీలో ఇళ్ళు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇంటికి విద్యుత్ లైన్లు వేసి ఇంటికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. జగనన్న కాలనీలో నిర్మాణాలు పూర్తి చేసుకొని ఏప్రిల్ నెలలో గృహప్రవేశాలు చేసుకుంటున్న ఇళ్ళుకు విద్యుత్ లైన్లులేక ఇంటికి విద్యుత్ వేసుకోవటానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ విషయం సంబంధిత విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా ఫలితం లేదని వారు వాపోతున్నారు. జగనన్న కాలనీలో అక్కడక్కడ విద్యుత్ స్థంబాలు వేసి వాటిని విద్యుత్ కలక్షన్ ఇచ్చారని, మా ఇంటికి విద్యుత్ వేసుకోవాలంటే అక్కడ నుంచి లైన్ తీసుకురావాలంటే చాల కష్టమని లబ్ధిదారులు వాపోతున్నారు. జగనన్న కాలనీలో ఇళ్ళు నిర్మించండి అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామని పదేపదే అధికారులు, ప్రజాప్రతినిధులు బాకాలు చెప్పారని తీరా ఇళ్ళు నిర్మించుకున్న తరువాత ఇళ్ళుకు విద్యుతే ఇవ్వలేక పోతున్నారని లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి గృహప్రవేశాల నాటికి ఇళ్లకు విద్యుత్ కలక్షన్లు ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు. దీనిపై సంబందిత గృహ నిర్మాణశాఖాధికారి రెడ్డి పావినాయుడుకు వివరణ కోరగా ఇప్పటికే విద్యుత్ స్థంబాలు వేయటం జరిగిందని ఈనెలాఖరు కల్లా లైన్లు వేసి విద్యుత్ ఇవ్వటం జరుగుతుందన్నారు.

ప్రజలను దోపిడీ చేస్తున్న ప్రభుత్వం : టీడీపీ అధ్యక్షులు కూన

విశాలాంధ్ర - ఆమదాలవలస : జగన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను దోపిడీ చేస్తుందని, ఇటువంటి దుష్టపాలన అంతమొందించాలని శ్రీకాకుళం జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గల 9వ వార్డులో ఇదేం కర్మ అంటూ టిడిపి కార్యక్రమం నిర్వహించింది. టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ - మన రాష్టానికి కార్యక్రమంలో భాగంగా మున్సి పాలిటీలో టీచర్స్ కాలనీ, గొల్ల వీధి, పంతులుపేట, అక్కివలస పలు ప్రాంతాలలో ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా విచ్చేసిన మాజీ శాసన సభ్యులు కూన రవి కుమార్కి పూలమాలలు, మంగళ హారతులుతో ఘన స్వాగతం పలికారు. ముందుగా పట్టణములో గల వీధుల్లో పర్యటించి, ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, చేస్తున్న దోపిడీలను వివరిస్తూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలు ప్రజలకు, వివరించి ప్రజల వద్ద నుండి సమాచారం స్వీకరించి ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అన్ని నిత్యవసరాల పైన మోయలేని భారాన్ని పెంచిన వైసిపి దుష్ట పాలన అంతమొం దించాలని పిలుపు నిచ్చారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేయా లని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీని ఓడిం చేందుకు అంత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం లో టిడిపి నాయకులు తమ్మినేని గీతా సాగర్, మొదలవలస రమేష్, బి.గోవిందరావు, తంగి గురయ్యా, సంపద రావు మురళి సార్, బివి.రమణమూర్తి, ఆర్.విజయ్ కుమార్, లతోపాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీ దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మోహన్ కుమార్ అధ్యక్షతన జాతీయ పంచాయతీ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోవింద బాబు మాట్లాడుతూ పంచాయతీలో విశిష్టమైన అధికారాలు ఉన్న సర్పంచ్ కి సరైన గౌరవం మాత్రం లభించడం

సర్పంచులకు సరైన గౌరవం లభించడం లేదు.

వాలంటరీ కి స్థాయికి మించిన అధికారాల...!

లేదని తెలిపారు. మండలంలో సర్పంచులసంఘం ఏర్పాటు చేయాలని, సంఘం ద్వారా పార్టీలకు అతీతంగా ఒకరికి ఒకరు సహకరించుకోవాలని తెలియజేశారు. మరికొందరు సర్పంచులు మాట్లాడుతూ గ్రామ సభ నిర్వహించినప్పుడు సచివాలయం ఉద్యోగులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అరకురా నిధులతో పంచాయతీని ముందుకు తీసుకెళ్లడం ఇబ్బందిగా ఉందని, పంచాయతీలకి పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని ఆవేదన వ్యక్తపరిచారు. చివరిగా ఎంపీపీ ప్రతినిధి కె వి జి సత్యనారాయణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన ప్రజలకు సౌలభ్యంగా ఉందని, పూర్తిస్థాయిలో సమస్యలు సచివాలయంలోనే పరిష్కారం అవుతున్నాయని, మండలంలో అధికారులు మరియు నాయకులు ప్రశాంతంగా వారి వారి విధులు నిర్వహించుకుంటున్నారని అన్నారు. చివరగా శాఖల వారీగా ఉత్తమ పంచాయతీలకు మెమెంటోలు అందజేసి శాలువలతో సన్మానించారు.

ఐసీయూలో నటుడు శరత్ బాబు.. విషమించిన ఆరోగ్యం

విశాలాంధ్ర - ఆమదాలవలస : సినీ నటుడు శరత్‌బాబు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వర్గాలు విడుదల చేసిన ప్రకటనల్లో ఉన్నాయని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐ జి ఆసుపత్రి ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉన్నారు. తన 21వ ఏట అరంగేట్రం చేశారు. ఆమదాలవలసలో నాటకాలు వేస్తూ నటనలో ప్రావీణ్యం సంపాదించారు. ప్రస్తుతం అతని వయస్సు 71 ఏళ్లు. కొద్దిరోజుల క్రితం శరత్‌బాబు అనారోగ్య సమస్యలతో చెన్నైలోనే ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. వైద్యుల సూచనల మేరకు బెంగుళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఏప్రిల్ 20న బెంగళూరు నుంచి హైదరాబాద్ తీసుకొచ్చి ఏఐజీలో చేర్చారు. శరత్ బాబుకి మల్టీఆర్గాన్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, లంగ్స్ ఇష్యూతో ఆయన ఇబ్బంది పడుతున్నారు. ఆయన పరిస్థితి ప్రస్తుతం విషమంగానే ఉందని వారి కుటుంబ సభ్యులకు వైద్యులు చెప్తున్నారు. ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేసిన నటుడు. దక్షిణాది భాషల్లో వచ్చే సినిమాల్లో నటించి ఒక విలక్షణమైన నటుడిగా గుర్తింపు పొందడమే కాకుండా పాలూరి మండలంలో కూడా పొందారు. తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేక అభిమానం సంపాదించుకున్న వ్యక్తి. ఆయన అయ్యప్ప భక్తుని పాత్రలో విశేషమైన మన్ననలను అందుకున్నారు. చిత్రపరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్‌కు తరలివచ్చినా ఆయన చెన్నైలోనే సెటిల్ అయ్యారు. శరత్‌బాబు శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస పుట్టి పెరిగారు. గాజుల కొల్లివలస దరి సంఘమేశ్వర స్వామి వారి ఆలయ కట్టడాలు కట్టించారు. సంగమేశ్వర కొండ ప్రాతినిధ్యాన్ని డాక్యుమెంటరీ చేయాలని ప్రభుత్వానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వివరించినట్లు తన కుటుంబ సభ్యులతో ఆమదాలవలస విచ్చేసినప్పుడు వివరించారు. 1972లో స్నేహితులంతా సత్యనారాయణ దీక్షిత్ (శరత్ బాబు) ను సినిమాల్లో ప్రవేశానికి మద్రాస్ పంపించారు. అప్పుడు వాళ్ళ ఇంటి ఎదురుగా ఉన్న బెజవాడ ఫోటో స్టూడియోలో తీసుకున్న చిత్రం స్నేహితులందరి ఇంటి వద్ద ఉండడం విశేషం. 1973 రామ రాజ్యం సినిమా ద్వారా చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు. సినీ ప్రయాణంలో 250కిపైగా సినిమాల్లో నటించారు. చివరిగా వకీల్‌సాబ్ సినిమాలో కనిపించారు. బుల్లితెరపైనా ప్రేక్షకులను మెప్పించారు. తెలుగు, తమిళ టీవీ సీరియళ్లలో నటించారు. అయన ఆరోగ్యం మెరుగుపడాలని, ఆసుపత్రి నుండి తిరిగి ఆరోగ్యం గా ఇంటికి రావాలని పలువురు అభిమానులు కోరుకుంటున్నారు.

పంచాయతీలకు పురస్కారాలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో పంచాయతీలకు వారి చేసిన సేవలు నిమిత్తం పురస్కారాలను అందజేశారు. సోమవారం మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామ్ మూర్తి, జడ్పిటిసి గోవిందరావు లు సర్పంచులు కు అభినందించి సన్మానం చేశారు. మండలంలోని పది పంచాయతీలకు ఈ పురస్కారాలు అంది. ఒక్కో విభాగం లోనూ మూడేసి వంతున సంబంధిత సర్పంచులకు అందించి సన్మానం చేశారు. పేదరిక నిర్మూలన ఉపాధి కల్పన, హెల్తి పంచాయతీలు, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీలు, వాటర్ సఫిషియంట్ పంచాయతీలు, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీలు, సెల్ఫ్ సఫీషి యెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పంచాయతీలు, పంచాయితీ విత్ గుడ్ గవర్నెన్స్, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీలు ఇలా తొమ్మిది కేటగిరీల్లో మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను ఆయా పంచాయతీలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కార్యదర్శులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.
ఫోటో: సర్పంచులను సన్మానిస్తున్న దృశ్యం: 24ఎస్‌కెఎల్‌ఎం24

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం

విశాలాంధ్ర - టెక్కలి : జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రతి గృహానికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవని తెలుసుకొని లోపాలు ఉంటే తక్షణమే సరి చేయమని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు తెలుసుకుంటున్నామని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా చేయడమే జగనన్న దేయమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15 వేల సచివాలయాలు, 7 లక్షల మంది జగనన్న సైనికులు ప్రతి ఇంటికి వెళ్లి వాళ్లకి ఏ సమస్య వచ్చినా గ్రామస్థాయిలో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టామని, ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటరీని నియమించామని ఏ చిన్న సమస్య వచ్చినా వాలంటరీయే పరిష్కరించేలా సచివాలయ వ్యవస్థను అందుబాటులో తెచ్చామని దీంతో గ్రామస్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చింతాడ గణపతి, సర్పంచ్ గుండెల సుజాత పాల్గొన్నారు.

జగన్‌పై నమ్మకం లేక కార్యకర్తలు టీడీపీలోకి వస్తున్నారు

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన నచ్చక, జగన్‌పై నమ్మకంలేక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ పార్టీలో చేరుతున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నిమ్మాడ అచ్చెన్నాయుడు క్యాంపు కార్యాలయంలో టెక్కలి మండలం తొలుసూరుపల్లి పంచాయతీ వైకాపా పార్టీ నుంచి శిగిలిపల్లి రామ్మూర్తి, హనుమంతు సింహాచలం, గూన మురళీరావు, హనుమంతు ఆనందరావుతో పాటు 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి అచ్చెన్నాయుడు పార్టీ కండువ వేసి పార్టీలో చేర్చుకున్నారు. అలాగే కోటబొమ్మాళి మండలం కిష్టుపురం పంచాయతీ బలరాంపురం గ్రామం నుంచి కామెల్లి సోమేష్, వాసు, తదితరులు టీడీపీలోకి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో కలిశారు. కాగా జిల్లా నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ విషయాలు చర్చించారు.

ఘనంగా ప్రేమ సాయి ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర - హిరమండలం : మండలకేంద్రమైన హిర మండలం సచివాలయం - 2కు ఎదురుగా గల ప్రేమ సాయి వృద్ధాశ్రమం నందు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి ఆరాధన ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయం ఓంకారం సుప్రభాతం, నగర సంకీర్తన సాయి లిఖిత నామ జపం, ప్రశాంతి పతాకావిష్కరణ ను హిరమండలం జోనల్ కన్వీనర్ అప్పలనాయుడు, వినాయక స్వామివారి పూజా కార్యక్రమం ఆశ్రమం అధ్యక్షుడు ఏ అబ్బాయి, శ్రీకృష్ణ భగవానుని పూజా కార్యక్రమం ఆశ్రమ జిల్లా ఇన్చార్జి కే ప్రహ్లాద్, శిరిడి సాయి పూజా కార్యక్రమం ఆశ్రమ సమన్వయకర్త ఎస్ సాయిబాబా, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ప్రత్యేక పూజలను ఆశ్రమ గౌరవ అధ్యక్షులు ఏవి సురేష్ నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు వస్త్ర వితరణ, ఆశ్రమ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం, పాదాచారులకు గొడుగులు పంపిణీ, ఆశ్రమంలో విశిష్ట సేవలు అందించిన ఆశ్రమ వాసి కె.నరసింహమూర్తిని ఆశ్రమ సభ్యులు సన్మానించారు. మెట్టూరు సత్యసాయి విద్యా విహార్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి సాయి గీత, సత్య సాయి విద్యా విహార్ కరస్పాండెంట్ పి ప్రసాదరావు, రామేశ్వరి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఎల్ యుగంధర్, జిహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మూర్తి మాస్టారు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురజనులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆశ్రమ కమిటీ సభ్యులు జోషుల గోవింద్ శర్మ చంటి మాస్టారు మేనేజర్ కే జయరాం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ 14567

విశాలాంధ్ర - రణస్థలం : వయో వృద్ధులు సహాయం కొరకు హెల్ప్ లైన్ 14567 ఉపయోగించుకోవాలని హెల్ప్‌లైన్ 14567 జి. సింహాచలం, విజయనగరం, శ్రీకాకుళం, జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ ఆదినారాయణ ఆధ్వర్యంలో జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ 14567లి పోస్టర్ ను గ్రామ సర్పంచ్ భవిరి రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ జి సింహాచలం మాట్లాడుతూ సమాచారం, భావోద్వేగ సహాయం, తల్లితండ్రులు-వృద్ధుల చట్టాలు, వ్యక్తిగత, కుటుంబ సమస్య లపై న్యాయ సలహాలు, సూచనలు, క్షేత్ర స్థాయిలో సహాయం కోసం జాతీయ వృద్ధులకు హెల్ప్ లైన్ 14567 టోల్ ఫ్రీ నెంబర్ వయో వృద్ధులు ఉపయోగించు కోవాలన్నారు. తల్లితండ్రులకు, వృద్ధులకు ఏ అవసరం వచ్చినా 14567 కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవిరి రమణ, వార్డ్ సభ్యులు ముద్దాడ రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ తిరుపతిరాజు, వీఆర్వో అప్పలనాయుడు, పిన్నింటి గౌరీనాయుడు పాల్గొన్నారు.

ఏఎస్ఐ కుటుంబానికి అండగా ఉంటాం : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఇటీవల మరణించిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ భాస్కరరావు కుటుంబానికి అండగా ఉంటామని జిల్లాఎస్పీ జి ఆర్ రాధిక అయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కవిటి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో మరణించిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ డి.వి భాస్కరరావు కుటుంబా సభ్యులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నగదు చెక్కులును సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అందజేశారు. ఈ మేరకు ఏఎస్ఐ సతీమణి భారతి నకు విడోఫండ్, ఫ్లాగ్ ఫండ్ రూపంలో మొత్తానికి రూ.75వేలు నగదు చెక్కులను ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ కుటుంబ నేపథ్యం, పిల్లలు చదువు తదితర అంశాలపై చర్చించి, మీకు మీ కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళల అండగా ఉంటుందని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు రావాల్సిన మిగిలిన ప్రయోజనలు సకాలంలో అందేటట్లు, చర్యలు తీసుకోవాలని కార్యాలయం సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ పరిపాలన అధికారిణి శోభారాణి, ఆయన కుటుంబ సభ్యులు ఉన్నారు.

సెంటెన్స్ కాన్వెంట్లో పని చేస్తున్న టీచర్లకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర - పాతపట్నం : పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్లోని పనిచేసి ఇటీవల బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్లో వీడ్కోలు సమావేశం నిర్వహించిన సహచర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వీడ్కోలు పలకడం జరిగింది. 30 ఏళ్ల సర్వీస్ చేసిన బయాలజీ అనసూయ టీచర్ రిటైర్మెంట్ కాగా 15 ఏళ్ళు పై బడి విద్యార్థులకు సేవలు అందించి ఆరోగ్యకారణాల వలన ఉద్యోగానికి రాజీనామా చేసిన ఉపాధ్యాయురాలు రాధారమణి టీచర్ ను కూడా ఘనంగ సత్కరించి వీడ్కోలు పలికారు. సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పాతపట్నం సెయింట్ ఆన్స్ కాన్వెంట్ స్కూల్లో ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దిన రాధారమణి టీచర్ ఇప్పుడు ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్ళిపోవటం బాధాకరంగా ఉందని సహచర ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే ఉద్యోగ బదిలీలలో భాగంగా సిస్టర్ క్రిస్టీజాన్, సిస్టర్ రునో ఇక్కడి నుండి బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. వారు ఎక్కడ పని చేసినా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. పని చేసే పాఠశాలలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

ఉత్తమ పంచాయతీలకు పురస్కారం



విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం 2021-22 మండల స్థాయి ఉత్తమ పంచాయితీలకు పురస్కారాలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలపరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల పరిషత్ అభివృది అధికారి కె. నిర్చలలు సోమవారం ఆయా సర్పంచ్‌లకు అందజేశారు. నేషనల్ పంచాయతీ అవార్డ్సులో స్వయం సమృద్ధి తో మౌలిక సదుపాయాలు, పేదరికం లేని మెరుగైన జీవనొపాది, నీటి సమృద్ధి తదితర అంశాలు కలిగిన పంచాయతీలు ఎంపిక అయ్యావని. ఎంపిక కాబడిన పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని అభినందిస్తూ దుస్సలువతో సన్మానం చేసి పురస్కారా పత్రాన్ని వారు అందించారు. సరియాబొడ్డపాడు, కొత్తపేట, వాంగ్రాడ, దంత, కిష్టుపురం, జీయన్నపేట, నారాయణవలస, హరిశ్చంద్రపురం, గంగరాం, అక్కయ్యవలస, ఎత్తురాళ్ళపాడు, సౌడాం, కోటబొమ్మాళి పంచాయతీలు ఈ పురస్కారాలకు ఎంపిక అయ్యాయన్నారు. ఈ కార్యాక్రమంలో హరిశ్చంద్రపురం సర్పంచ్ గురువెళ్ళి కేశవరావు, జీయన్నపేట ఉప సర్పంచ్ బమ్మిడి సూర్యరావు, గంగరాం సర్పంచ్ ప్రతినిధి పేడాడ వెంకటరావు తదితరులు ఉన్నారు. అయితే జిల్లా స్థాయి ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన దంత, ఎత్తురాళ్ళపాడు వంచాయతీలకు జిల్లాపరిషత్ కేంద్రంలో ఆయా సర్పంచ్‌లకు అవార్డులు అందజేశారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - పలాస : వేసవి ఎండల దృష్ట్యా ప్రయాణీకుల దాహార్తి తీర్చేందుకు కాశీబుగ్గ పోలీసులు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా సోమవారం మూడురోడ్ల జంక్షన్ వద్ద చలివేంద్రంను ఏర్పాటు చేశారు. దీనిని కాశీబుగ్గ డిఎస్పి శివరామరెడ్డి ప్రారంభించారు. కాశీబుగ్గ సి.ఐ శ్రీనివాసరావు ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండల వలన వడదెబ్బ తగిలే సూచనలు ఎక్కువగా ఉన్నాయని, ప్రయాణీకులు తమ పనులను 11 గంటల లోపల ముగించి ఇళ్లకు చేరాలని సూచించారు. పోలీసుల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

త్రాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - పాతపట్నం : నియోజికవర్గంలో పూర్తిస్థాయిలో త్రాగునీటి సమస్యను నిర్మూలించేందుకుగాను జలజీవన్ మిషన్ పదకం క్రింద పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డిశాంతి 5కొట్లుకు పైగా నిధులను మంజూరు చేయించారని అర్డబ్ల్యుఎస్ డి ఈ జి.మధుసూధనరావు, ఏఇ కళ్యాణ్ రామ్‌లు తెలిపారు. ఈ మేరకు స్థానిక మహేంద్రతనయ నది ఓడ్డున యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ వద్ద గ్రామస్తులు, గ్రామ పెద్దలు సమక్షంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడంతో పాటు ముఖ్యంగా పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి గ్రామ దేవత ఉత్సవాల సందర్భంగా త్రాగునీటి సమస్య రాకుండా ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు యుద్ధప్రాతిపదికన వాటర్ టాంక్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. మరో 20రోజుల్లో పాతపట్నం ప్రజలకు అంకితం చేస్తామని డిఈ జి.మధుసూధనరావు తెలియచేసారు. అమ్మవారి భక్తురాలుగా పాతపట్నం ప్రజలు దాహర్తిని తీర్చుతున్నారని వైస్ ఎంపిపి సవిరిగాన ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కొండాల అర్జునుడు, నీలమణి దుర్గ అలయకమిటి చైర్మన్ నూలు ఈశ్వరరావు,రజక సంఘ జిల్లా అధ్యక్షుడు గోరుశెట్టి వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి గొకవలస రాము, వార్డ్ మెంబర్లు మజ్జి వరదరాజు, టీ సుధాకర్ పి.తిరుపతి రావు,మజ్జి తిరుపతి రావు, కనకల బైరాగి, కనకల, నీలకంటు, పోలుబోతు బుద్దు, పొలుబోతు లక్ష్మణ్, దప్పాడి శంకర్ రావు, పెద్దింటి నగేష్, పైల బోగిరజు ప్రదీప్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ నియామకాల్లో ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలి

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ కె.రవిబాబు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : యూనివర్సిటీలో చేపట్టే బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో ఎస్టీ రిజర్వేషన్ తప్పనిసరిగా అమలు చేయాలని ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంబా రవి బాబు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీని సోమవారం కమిషన్ సభ్యులతో కలిసి ఆయన సందర్శించి వర్సిటీ వీసీ, అధికారులు, బోదన సిబ్బంది, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమావేశమయ్యారు. ఇప్పటివరకు వివిధ ప్రభుత్వాల హయాంలో జరిగిన తప్పిదాలను సరిచేస్తూ రాజ్యాంగపరంగా ఎస్టీలకు రిజర్వేషన్ అందేలా కమిషన్ కృషి చేస్తుందన్నారు. అంబేద్కర్ వర్సిటీలో పనిచేస్తున్న 74 మంది కాంట్రాక్టు ఫ్యాకల్టీలో ఐదుగురు ఎస్టీ అధ్యాపకులు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరే ఉన్నారని చెప్పారు. రానున్న నియామకాల్లో మిగిలిన వారిని భర్తీ చేయాలన్నారు. వర్సిటీలో ఉన్న 211 మంది బోధనేతర సిబ్బందిలో కేవలం ఇద్దరే ఎస్టీలు ఉన్నారని రిజర్వేషన్ ప్రకారం ఇంకా 13 మంది ఉండాలన్నారు. వర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయడం లేదని కళాశాల వారీగా ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ అమల తీరుపై 15 రోజుల్లో గా కమిషన్కు నివేదికను సమర్పించాలని వర్సిటీ రిజిస్ట్రార్ ను ఆయన ఆదేశించారు. రిజర్వేషన్ అమలు చేయని కళాశాలలకు అనుబంధ ప్రతిపత్తిని రద్దు చేయాలన్నారు. వర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు మాట్లాడుతూ వర్సిటీలో ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేసి గిరిజనులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు వి.శంకర నాయక్, కే రామలక్ష్మి వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ రాజేంద్రప్రసాద్, వర్సిటీ ప్రిన్సిపాల్ ఎస్ ఉదయ్ భాస్కర్, తహసీల్దార్ టి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రవీణ్ ప్రకాష్ చర్యలపై నిరసన

విశాలాంధ్ర - ఆమదాలవలస : విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సుడిగాలి పర్యటనలో పలువురుపై తీసుకున్న చర్యలకు ఉపాధ్యాయులు సోమవారం పాఠశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు లేకుండా సస్పెన్షన్ చేయడమేమిటని నిలదీశారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సుడిగాలి పర్యటనలు, సస్పెన్షన్ల పరంపరులను ఖండిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీ నర్సపేట ఉపాధ్యాయులు, ఇన్ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు, ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణమూర్తి ఆధ్వర్యంలో, పాఠశాల సమయం ముగిసిన తర్వాత నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఎస్వి రమణమూర్తి మాట్లాడుతూ పుస్తకాలు లేకుండా అరకొర పుస్తకాలతో విద్యా సంవత్సరం పూర్తి చేసిన ప్రభుత్వం, వారి తప్పులను కప్పిపుచ్చేందుకు ఇలాంటి విద్యా స్థాయి ఉన్నతాధికారులతో సందర్శనలు చేయిస్తుందని విమర్శించారు. కాబట్టి వెంటనే అక్రమ సస్పెండ్లను ఎత్తివేసి, ఉపాధ్యాయుల ఆత్మ అభిమానాన్ని కించపరిచే చర్యలు మానుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తం గా ఉద్యమించి నియంత అధికారుల అక్రమ చర్యలు మానుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది మరియు పిఆర్టియు, యస్టియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాక్ గుర్తింపు సన్నద్ధం : ఆర్జీయూకేటీ ఛాన్సర్ ప్రొఫెసర్ కేసి.రెడ్డి

విశాలాంధ్ర - ఎచ్చర్ల : రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ) కు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) గుర్తింపును కు సన్నద్దం చేస్తున్నట్లు ఆర్జియూకేటీ ఛాన్సర్ ప్రొఫెసర్ కేసిరెడ్డి అన్నారు. మండలంలోని ఎస్ ఎం పురం కొండపై ఉన్న శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్ సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూజీసీ నిబంధనల మేరకు అన్ని వర్సిటీలు నాక్ గుర్తింపు తప్పనిసరిగా పొందాలన్నారు. అలాగే ఆర్జీయూకేటీ కూడా నాక్ గుర్తింపునకు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఆర్జీయూకేటీకి నాక్ గుర్తింపు సాధించేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇక్కడ క్యాంపస్లో 66.7 కోట్ల రూపాయలతో క్లాస్ రూమ్ కాంప్లెక్స్ కోసం మూడు బ్లాకులు నిర్మిస్తున్నామని, ఇందులో ఓ బ్లాకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి వినియోగంలోనికి తీసుకువస్తామన్నారు. సౌర విద్యుత్తు వినియోగం కోసం నెడ్ క్యాప్ అధికారులతో చర్చిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వర రావు, ఏవో ముని రామకృష్ణ, అకాడమిక్ డీన్ మోహన కృష్ణ చౌదరి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ తమ్మిరెడ్డి, డి ఈ ఈ వెంకటరెడ్డి, ఏఈ కోదండరాం, ట్రిపుల్ ఐటి ఇంజనీర్ సురేష్, పి ఆర్ఓ మామిడి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో సోషల్ ఆడిట్ తప్పనిసరి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో సోషల్ ఆడిట్ తప్పనిసరి అని ఎంఈవో కారు పున్నయ్య తెలిపారు. ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై మూల్యాంకనం అనే అంశంపై సోమవారం నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25న పాఠశాల ఆవరణలోనే సోషల్ ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాల హెచ్ఎం మొబైల్‌లో యాప్‌ను తెరిచి పాఠశాలకు సంబందించిన వివరాల న్నింటినీ అంశాల వారీగా నమోదు చేయాలన్నారు. పాఠశాల స్థితిగతులు నాడు నేడుకు ముందు తాజా పరిస్థితిని పొందుపర్చాలన్నారు. అలాగే పాఠశాలకు సంబందించి 107 ప్రశ్నలపై ఆప్షన్ల మేరకు సమాధానాలు అప్‌లోడ్ చేయాలన్నారు. డీఆర్‌పీ వసంత రాజారావు యాప్‌లో పొందుపర్చిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ, సర్వశిక్ష అధికారులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం అన్న క్యాంటీన్

- ఐదవ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ పేదలకు వరం లాంటిదని నియోజకవర్గ మహిళా కార్యదర్శి గొండు స్వాతిశంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ సోమవారం ఐదో రోజు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కార్యదర్శి గొండు స్వాతిశంకర్ పాల్గొని పేదలకు భోజనం అందించారు. ఈ సందర్భంగా స్వాతి శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. సుమారు 430 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ పండ్రంకి శంకర్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, ఉత్తరాంధ్ర కళ్యాణ్ రామ్, టౌన్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుర్రి మధు, బైరీ మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు, పేట పద్మా,వారాది సూర్యనారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

విశాలాంధ్ర - కవిటీ : మండలంలోని బైరిపురం గ్రామానికి చెందిన పుల్లట కుశరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నర్తు రామారావు పరామర్శించి ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నర్తు నరేంద్ర, ఇప్పిలి కృష్ణారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మే 8న జలుమూరులో సందడి చేయనున్న జబర్దస్త్ టీం

విశాలాంధ్ర - జలుమూరు : మండలం జలుమూరు గ్రామంలో మే 8వ తేదీన జబర్దస్త్ టీం రానుంది. ఆదిలక్ష్మి అమ్మవారు మహోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈవెంట్లో పాల్గొనేందుకు వస్తున్నట్లు జబర్దస్త్ ఫేమ్ నరేష్ తెలిపారు. ఈ మెగా ఈవెంట్ ను నిర్వహిస్తున్న వారు నాయుడు ఈవెంట్స్ అని ఆయన తెలిపారు. ఈ ఈవెంట్లో తమకు అవకాశం కల్పించిన గ్రామ కమిటీ సభ్యులకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మ లేకున్నా అంతటా నువ్వే కిరణ్!

సోంపేటలో అశ్రునయనాల మధ్య కిరణ్‌చంద్‌కు నివాళి

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఊరంతా ఒక్కట య్యింది. రాజకీయాలు, ఇతరత్రా విబేధాలు అన్నింటిని పక్కనబెట్టి బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందిన ఎం.కిరణ్‌చంద్‌కు సోమవారం పట్టణ ప్రజలంతా కలిసి ఘన నివాళులు అర్పించారు. సోంపేట మెయిన్ రోడ్డు గుండా విద్యార్థులు, ఉద్యోగులు, రాజకీయ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ఇలా అన్ని వర్గాలు కలిసి కొవ్వుత్తుల ర్యాలీ నిర్వహించారు. కిరణ్‌చంద్ అమర్ రహే అంటూ నినాదాలు మిన్నంటాయి. కిరణ్‌చంద్ మృతి చెందడంతో అతడి అవయవాలైన గుండె లివర్, ఊపిరితిత్తులు, కిడ్నీలు మొదలైనవి సజీవంగా తీసి గ్రీన్ చానెల్ ద్వారా వేర్వేరు ప్రాంతాలకు ఆదివారం గంటల వ్యవధిలోనే పంపించి మరో నలుగురు వ్యక్తులకు ప్రాణదానం చేసిన విషయం తెల్సిందే. ఇదిలా ఉండగా శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి నుంచి కిరణ్‌చంద్ పార్థివ దేహాన్ని సోమవారం ఉదయం వారి తల్లిదండ్రులు, బంధువులు సోంపేట తీసుకు రాగా పెద్దసంఖ్యలో ప్రజలు హాజరై దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ దాసరి రాజు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు. సోంపేటలో ప్రతిచోటా ఈ విషయం చర్చనీయాంశమైంది.

ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం మరువాడ పంచాయతీలో పేదరికం లేని ఉత్తమ పరిపాలన అందించిన అందించేందుకు కృషి చేస్తున్న మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజుకు ఉత్తమ పంచాయతీ అవార్డుకు ఎంపిక కావటంతో, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, ఎంపీడీవో, జీ.ఉమాసుందరి ఘనంగా సన్మా నించారు. పంచాయతీ కార్యదర్శి రామారావును సన్మానించారు. అలాగే బోరుభద్ర పంచాయతీ సర్పంచ్, బుసకల లక్ష్మి కాంతం లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి వాసవిలకు ఘనంగా సన్మానం చేశారు. అలాగే తోటాడ పంచాయతీ, చెట్ల తాండ్ర తో పాటు పలు పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక కావడంతో సంబంధిత సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ఘనంగా సన్మానం చేసి, ఉత్తమ పంచాయతీ అవార్డు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, మండల పిఏసిఎస్ డైరెక్టర్ పిలక రవి కుమార్ రెడ్డి, మండల పంచాయతీ విస్తరణ అధికారి హనుమంతు శిశు భూషణరావు తో పాటు, పలువురు పంచాయతీ కార్యదర్శిలు అధికారులు ఉన్నారు.

ఉత్పాదకతను పెంచే ఆవిష్కరణలు రావాలి

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : వ్యవసాయంలో పంటల ఉత్పాదకతను పెంచే కొత్త ఆవిష్కరణలు రావాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. సోమవారం శ్రీకాకుళం నగరంలోని స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంల ఆచారం ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఎఎన్జిఆర్ఎయు), వ్యవసాయశాఖ ఆధ్వర్యాన నిర్వహించిన ఉత్తర కోస్తా మండల వ్యవసాయ పరిశోధన - విస్తరణ సలహా మండలి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయాన్ని సాధారణ పద్ధతు ల్లోనే చేయడం వల్ల ఫలితాలు రావని, రైతులకు ఎదుర్కుంటున్న సమస్యలకు పరిష్కారాలు చూపి ఆధునిక పద్ధతుల వైపు వారిని మరలించాలని సూచించారు. చైనాతో పోలిస్తే దేశంలో వరి ఉత్పాదకత సగము మాత్రమే ఉందని, అదే ఎరువుల వినియోగం పరిశీలిస్తే రెట్టింపు ఉందని చెప్పారు. వరి నుంచి ఇథనాల్, చెరుకు ఉంచి మొలాసిస్ ఉత్పత్తుల మాదిరి ఇతర పంటల్లోనూ ఆ రకమైన ప్రత్యామ్నాయ ఫలితాలు రాబట్టేలా శాస్త్రవేత్తలు కృషి చేయాలన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు పెరుగుతున్న నేపథ్యంలో వరి సాగు మరింత పెరిగే అవకాశం ఉందని, దాని స్థానంలో ఇతర ప్రత్యామ్నయ పంటలు వేసేలా రైతులను ప్రోత్సాహించాలన్నారు. ఎఎన్జిఆ1రియు రీసెర్చ్ డైరెక్టర్ డా. ఎల్. ప్రశాంతి, మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ వల్ల సాగు ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. వరికి ప్రత్యా మ్నయంగా మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. డా. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల ఉత్పతికి సంబంధించి రైతులు మెలుకువలు తెలుసుకోవాలని చెప్పారు. రైతులు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని సులభతర వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి శ్రీనివాస్, డా పివికె జగన్నాధరావు, డా నేతాజీ, పత్తి ప్రధాన శాస్త్రవేత్త శ్రీలక్ష్మి, కలుపు శాస్త్రవేత సుబ్రహ్మణ్యం శ్రీకాకుళం, విజయనగరం జెడిలు శ్రీధర్, వి.టి రామారావు, అనకాపల్లి ఎడి రామారావు ఎం. వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేంద్రియాల ద్వారా బుద్ధి వికాసం జరుగుతుంది

బి.వి.కె సైన్టిక్ ప్రముఖ్ డి రాజశేఖర్

విశాలాంధ్ర - కవిటీ : విద్య పిల్లలకు జ్ఞానేంద్రియాలు ద్వారా బుద్ధి వికాసం జరుగుతుందని బి.వి.కె సైన్టిక్ ప్రముఖ్ డి.రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని జగతి పూడి వెంకటరమణ విజ్ఞాన భారతి పాఠశాలలో శిశు విహార్ ముగింపు సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి.వి.కె సైన్టిక్ ప్రముఖ్ డి.రాజశేఖర్ ఆధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పిల్లలకు ప్రేమ,భద్రత రెండు ఉండాలని చిన్నారులు ప్రదర్శించిన కృత్యాలు చదువులో భాగమని వాటి ద్వారా బుద్ధి వికాసం, వ్యక్తిత్వ వికాసం జరుగుతాయని తెలియజేశారు. పిల్లలు తల్లిదండ్రులకు అడిగే ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు చెప్పాలని సూచించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధాన ఆచార్యులు పొందల జానకి రామయ్య మాట్లాడుతూ మన భారతీయ పద్ధతిలో సంస్కారములు ద్వారా మాత్రమే శిశువులో శీల నిర్మాణం సాధ్యమవుతుందని విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులే మొదటి కారకులని పాఠశాల వారికి బంగారు భవిష్యత్తుకు సరైన బాటలు వేస్తుందని తెలియజేశారు.పాఠశాల కరస్పాండెంట్ భావన నారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చేసే కృత్యాలలో తెలుగు, ఇంగ్లీష్, గణితం, సైన్స్ ఉన్నాయని గేయాలు రూపంలో విద్య నేర్పించబడిందని తెలియజేశారు. అనంతరం శిశు విహార్ విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్య డి. డిల్లేశ్వరరావు, శిశువిహార్ ఉపాధ్యాయులు గాయత్రి, అంజలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుంప శ్రీనివాసరావును ఆదర్శంగా తీసుకోవాలి. ఎంపీపీ రాజేశ్వరి అప్పారావు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : పంచాయతీ కార్యదర్శుల పని విధానంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు, చిన్న తుంగం పంచాయతీ కార్యదర్శి దుంప శ్రీనివాసరావును ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, ఎంపీడీవో జి ఉమా సుందరి అన్నారు. ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డుకు ఎంపికైన దుంపల శ్రీనివాసరావును సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా దుస్తాలువతో సన్మానం చేసి ఉత్తమ అవార్డు ధృవపత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్యదర్శిగా ప్రజాప్రతినిధులతో మమేకమై, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ పరిపాలన విధానంలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని వారన్నారు. అటువంటి ఉత్తమ సేవలు అందించిన కార్యదర్శిని,మండలం లో కల మిగతా కార్యదర్శులు ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ విస్తరణ అధికారి హనుమంత శశిభూషణరావు, అధికారులు, సర్పంచులు 34 పంచాయితీ ల కార్యదర్శులు ఉన్నారు.

క్యాన్సర్ బాధితులకు బాధితులకు సేవా సంఘం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం ఒడ్డివాడ గ్రామానికి చెందిన కల్లేపల్లి తవిటి నాయుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సందర్భంగా, సంతబొమ్మాళి సేవా సంఘం ప్రతినిధులు అట్టాడ సాయికుమార్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.సేవా సంఘం 5500 రూపాయలు సహాయం చేయగా, జిల్లా మహిళా పోలీస్ సంఘం నుంచి 2500 రూపాయలు సహాయాన్ని అందజేశారు. బాధితునికి ఇద్దరు పిల్లలు కుటుంబ సభ్యులు ఉండగా, కుటుంబ పోషణ విషయమై ఇబ్బంది పడుతుండగా మొత్తంగా ఎనిమిది వేల రూపాయలు సహాయం చేసినట్లు సేవా సంఘం ప్రతినిధి అట్టాడ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాదిన వెంకట్రావు, శంకర్రావు మాస్టారు తదితరులు ఉన్నారు.

కవిటిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - కవిటీ : మండల కేంద్రమైన కవిటి లో జిల్లా అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో సోంపేట ఆరోగ్యం కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో సుమారు 70 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. అందులో 15 మందికి కళ్ళజోళ్లకు ఎంపిక చేసి 15 మందికి ఉచితంగా మందులు అందజేశారు.10 మందికి కంటి ఆపరేషన్లకు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో వైద్య సహాయకులు కిరణ్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, మండల కాప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సిరిమనోత్సం ..ఊరేగింపునకు సిద్ధం

విశాలాంధ్ర - పోలాకి : ఘనంగా నిర్వహిస్తున్న సిరిమానోత్సవం ఊరేగింపుకు సిద్ధం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రియాగ్రహారంలో గత 11 సంవత్సరాల క్రితం జరిగిన సిరిమానోత్సవం మళ్ళీ నేడు ఊరేగింపు జరగడం ఆనందంగా ఉందని గ్రామస్తులు తెలి పారు. ఈ ఉత్సవాల్లో సిరి మానోత్సవం తిలకించుటకు వేలమంది భక్తులు పాల్గొంటారని సర్పంచ్ బెవర నూకరాజు మాజీ సర్పంచ్ లు లావేటి కృష్ణరావు మద్దు అప్పయ్య తెలిపారు. ఊరేగింపు కార్యక్రమంలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు పంచాయితీ ముఖ్య సలహాదారులు గుజ్జల తవిటయ్య తెలిపారు.

జగన్నాథపురంలో 'జగనన్నే మా భవిష్యత్తు'

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం జగన్నాథ పురం గ్రామంలో పంచాయతీ సర్పంచ్ జోగి రాములమ్మ ఆధ్వర్యంలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలని సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని, సచివాలయాల ద్వారా ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు అందుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాగర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పుక్కళ్ళ లక్ష్మణరావు, మహిళలు, వాలంటీర్లు, వైకాపా నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - కవిటీ : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పలువురు ప్రజా ప్రతి నిధులకు ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ ఆధ్వర్యంలో పలువురు సర్పంచులకు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తదనంతరం మండలంలో గల వివిధ పంచాయతీలలో ఉత్తమ సేవలు అందిస్తున్న మండలంలో గల పంచాయతీ సర్పంచులకు, ఎంపీటీసీలకు, ఉత్తమ సేవలు అందించిన వారికి దుస్సాలువాతో సత్కరించి అవార్డులు ప్రధానోత్సవం చేసి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా కవిటి ఉషోదయ యువజన సంఘ అధ్యక్షుడు పాండవ చంద్రశేఖర్, యువజన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మండల ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ దంపతులకు శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. అలాగే కవిటి సచివాలయం వద్ద సర్పంచ్ పూడి లక్ష్మణరావు,ఈవో వీరభద్ర స్వామి లకు ఘనంగా సత్కరించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఈవో పీ ఆర్ డి శివాజీ పాణిగ్రాహీ, ఈవో వీరభద్ర స్వామిలకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.